RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 41 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 4 ఆదివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# సీఎస్‌ను కలిసి పెండింగ్ డీఏలు, బకాయిలు ఇవ్వాలని వినతి



### నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల రాష్ట్రస్థాయి సదస్సు

హైదరాబాద్, మే 3 (నగరనిజం): రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు సర్కార్ తీరుపై గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను ఇంతవరకు పరిష్కరించలేదని ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు.. మరీముఖ్యంగా కిందిస్థాయి ఉద్యోగుల్లో తీవ్ర అసహనం కనిపిస్తుంది.దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉ న్న ఉన్న సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే భవిష్యత్ కార్యచరణను సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యో గుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో జేఏసీ నేతలు శనివారం సీఎస్ రామకృష్ణారావును సచివాలయంలో కలిసి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు నేడు (ఆదివారం) తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తమ సమస్యలను పరిష్కరించ కుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామంటున్నారు. ఇప్పటికే తెలంగాణ ఉద్యో గుల జేఏసీ ప్రకటించినట్టుగా జూన్ 9న భారీస్థాయిలో మహాధర్నా చేపట్టనున్నారు.ఈలోపు ప్రభుత్వం దిగివొచ్చి పెండింగ్ సమస్యల్లోని 5 డీఏలు, రూ.10 వేల కోట్ల వరకు ఉన్న బకాయి బిల్లులు, పీఆర్సీ అమ లు, ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు, సీపీఎస్ రద్దు వంటి ప్రధాన డిమాండ్లను పరిష్కరిస్తే ఆలోచిస్తామని జేఏసీ నేతలు చెబుతున్నారు. అలాకాకుండా ఎప్పటిలాగే కాలయాపన చేస్తే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెగేసి చెబుతున్నారు.చాలాకా లంగా పెండింగ్‌లో ఉన్న 57 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేస్తుంది సీఎం, డి ప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులను తా ము ఎన్నిసార్లు కలిసినా ఒక్క అడుగు ముం దుకు పడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలోని ఉద్యోగుల నుంచి తమపై వస్తున్న ఒత్తిడి నేపథ్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటించాల్సి వస్తోందని ఓ ఉద్యోగ జేఏసీ నేత తెలిపారు.

### ప్రధానమైన డిమాండ్లు

పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు వెంటనే విడుదల చేయాలి. 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులు క్లియర్ చేయాలి. ఇ వ్యవస్థను రద్దు చేస్తూ ట్రెజరీ విభాగం ద్వారా బిల్లులను క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించాలి.ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్సీ సిఫార్సులను అమలు చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్ల కాంట్రిబ్యూషన్‌తో ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలు చేయాలి.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ.ఏప్రిల్ మే నెలల్లోనే సాధారణ బదిలీలు చేపట్టాలి.జీవో 317ను సమీక్షించి, బాధితుల బదిలీల కోసం సూపర్ న్యూమరరీ పోస్టుల ను కల్పించి.. వీలైనంత త్వరగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను తిరిగి వారి స్థానిక జిల్లాలకు కేటాయించాలి.

### ఉద్యోగులు పేర్కొంటున్న డింగ్ డిమాండ్లు

అన్ని శాఖలలో పనిభారాన్ని తగ్గించేందుకు కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో అదనపు క్యాడర్ స్ట్రెంత్‌ను మంజూరు చేయాలి.రంగారెడ్డి జిల్లా ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ, ఉద్యోగులకు రవాణా సౌకర్యాలు కల్పించడం.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం. భవిష్యత్ నియామకాలలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయ డం, మినిమమ్ టైమ్ స్కేల్ అమలు.సర్వశిక్షా అభియాన్ వంటి కేంద్ర ప్రయోజిత పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్ట్, కేజీబీవీ ఉద్యోగుల క్రమబద్ధీకరణ.

ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు.సార్వత్రిక ఎన్నికల ప్రారంభానికి రెండు నెలల ముందు చేపట్టిన బదిలీలను రద్దుచేసి, పాత స్థానాలకు బదిలీ చేయడం.రాష్ట్ర జాయింట్ స్టాఫ్ కౌన్సిల్/ ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రధాన ఉద్యోగ సంఘాలకు గుర్తింపునివ్వాలి.పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ల క్లియరెన్స్ కోసం రాష్ట్రస్థాయిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి.పీఆర్సీ బిల్లులకు సంబంధించిన క్లెయిమ్‌లను ఆర్థికశాఖకు బదులుగా ట్రెజరీలు/పీఏవో డిపార్ట్‌మెంట్ ద్వారా అడ్మిట్ చేయడానికి అనుమతి, పీఆర్సీ 2020కు ముందు బిల్లులను అనుమతించే ఆలస్యాన్ని నివారించడానికి దాని సమయాన్ని 31.3.2023 నుంచి 31.3. 2026 వరకు వ్యవధిని పొడిగించాలి. పదవీ విరమణ అనంతరం సర్వీస్ పొడిగింపు, రీ–ఎంపాయిమెంట్ చేయొద్దు. తద్వారా సర్వీస్‌లో ఉన్న జూనియర్ ఉద్యోగుల ప్రమోషన్ ప్రయోజనాలు కాపాడాలి.గ్రేడ్ 1, 2, 3, 4 కింద గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, ఉద్యోగులు/ క్యాడర్ కేటాయింపు, నియామక తేదీ నుంచి సర్వీస్‌ను లెక్కిస్తూ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కాలాన్ని 4 సంవత్సరాల నుంచి 2 సంవత్సరాలకు తగ్గించి ప్రమోషన్లు కల్పించడం.పరిపాలన అసౌకర్యాన్ని నివారించడానికి ప్యానెల్ సంవత్సరం మొదటి సెప్టెం బర్ నెలలో అన్ని విభాగాలలో డీపీసీలను నిర్వహించడం ద్వారా అర్హులైన ఉ ద్యోగులందరికీ పదోన్నతులు కల్పించాలి.మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు సంబంధించి జీవో 142, పోలీస్ శాఖ జీవో నెం.42ని పునఃసమీక్షించాలి. ఇటీవల ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జీ చిన్నారెడ్డి అధ్యక్షతన ఉద్యోగుల ఫిర్యాదులను పరిశీలించేందుకు ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పా టు చేశారు. నిబంధనలతో పాటు ఈ విషయంలో అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయాలి.ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ క్యాడర్ స్ట్రెంత్‌ను ఆమోదించాలి.హెచ్‌వోడీల నుంచి సెక్రటేరియట్‌కు బదిలీలపై నియామకాల కోసం 12.5 శాతం కోటా అమలు చేయాలి.శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి వద్ద సర్వెనెం.37లో ఉన్న టీఎన్‌జీవో ఫేస్–2కు చెందిన 101.02 ఎకరాల స్థలాలను టీఎన్జీవో ఎంసీహెచ్ఎస్ లిమిటె డ్‌కు ప్రభుత్వం కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి.గోపన్నపల్లిలోని సర్వే నెం.36, 37లో ఉన్న భాగ్యనగర్ టీఎన్జీవో మ్యుచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకు ఇంటి స్థలాల భూమి కేటాయింపు.

ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ క్లాస్–4 ఉద్యోగులలో మిగిలిపోయిన 50 మంది ఉద్యోగులు, 9, 10వ షెడ్యూల్స్ స్థానికత జిల్లా, జోనల్, మల్టీ జోనల్, అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో పనిచేస్తున్న తెలంగా ణ వారిని తెలంగాణకు తీసుకురావాలి.జిల్లా ప్రజా పరిషత్ వ్యాధిగ్రస్థ ఉద్యోగులపై ఆధారపడిన పిల్లలు/కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలి.రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, వైద్య విధాన పరిషత్, గ్రంథాలయ సంస్థ, మార్కెటింగ్ కమిటీ, ఎయిడెడ్ సంస్థ ఉద్యోగులకు హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా జీతభత్యాలు చెల్లించాలి.నర్సింగ్ డైరెక్టరేట్‌ను మంజూరు చేయాలి. రాష్ట్రంలోని 2.9 లక్షల మంది పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక పెన్షనర్స్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి. అసోసియేషన్ల భవనాలకు స్థలాలు కేటాయించాలి.ఉద్యోగులపై ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర కేసులకు సంబంధించిన ఫైళ్లను వేగవంతంగా క్లియరెన్స్ చేసి, కమి టీ వేయడం, విచారణను వేగవంతం చేసి ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఉన్నత విద్యార్హతలను పొందేందుకు ఓబీ సౌకర్యాన్ని అందించడానికి జీవో నెం.342 పునరుద్ధరణ చేయాలి. మరణించిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు కారుణ్యనియామకాలు చేపట్టాలి.వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూశాఖకు తీసుకురావాలి.ఓల్డ్ పెన్షన్ సిస్టమ్/కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టమ్ అమలు చేయకుండా ఉస్మానియా వర్సిటీలో పక్కనపెట్టిన ఆర్డర్లను రద్దు చేయాలి. సీపీఎస్/ఓపీఎస్‌ను అమలు చేయాలిసిరుకుల, మోడల్ స్కూల్ టీచర్లందరికీ ప్రతినెలా 1న వేతనాలు చెల్లించాలి.అన్ని జిల్లాలకు డీఈవో పోస్టులు, డీఐఈవో పోస్టులు, విద్యాశాఖలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు డిప్యూటీ ఈవో పోస్టులు, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలి.క్లాస్–4 ఉద్యోగుల అన్ని ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా పూరించాలి. ఉద్యోగ సంఘానికి జిల్లాలలో, రాష్ట్రస్థాయిలో అసోసియేషన్‌లకు కార్యాలయా లకు స్థలాలు మంజూరు చేయాలి.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులకు టైమ్ స్కేల్ మంజూరు చేయాలి.ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. స్పెషల్ టీచర్స్‌కు (398) నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలి. 1/9/2004 కంటే ముందు, నోటిఫికేషన్ జారీచేసిన ఆ తర్వాత నియామ కాలు చేపట్టిన ఉద్యోగులకు సీపీఎస్ నుంచి ఓపీఎస్‌ను అమలు చేయాలి.గత 35 సంవత్సరాల నుంచి మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఉర్దూ అకాడమీలో పనిచేస్తున్న 142 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల కు జీవో నెం.14 ప్రకారం పీఆర్సీ అమలు చేయాలి. జీవో నెం.60 ప్రకారం కనీస వేతనం, అరియర్స్‌తో సహా చెల్లించి, వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలి.దివ్యాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పెండిగ్‌లో ఉన్న మూడు పీఆర్సీలను అమలు చేయాలి.పెన్షన్ క్యూటేషన్‌ను 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇతర రాష్ట్రాల్లో అమలవు తున్నట్టుగానే తెలంగాణలో కూడా అమలు చేయాలి.టీజీఎల్ఐ బోనస్ 130 శాతం నుంచి 80 శాతానికి తగ్గించారు. దీంతో వడ్డీ రేటును వెంటనే పునరుద్ధరించాలి.మారుమూల ప్రాంత ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక వైద్యులకు ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలి.

బిశ్వాల్ కమిషన్ 20 సంవత్సరాల సర్వీస్‌కు పూర్తి పెన్షన్ మంజూరుకు ప్రతి పాదించింది. కాబట్టి 01/7/2018 నుంచి దీన్ని అమలు చేయాలి. ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశపెట్టిన ఉమ్మడి టైం టేబుల్‌ను మార్చాలి. గురుకులాల్లో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరించాలి.ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖలో కొత్త జిల్లాల్లో క్యాడర్ స్ట్రెంత్ శాంక్షన్ ఫైల్‌ను సీఎం ఆమోదించాలి. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, వర్కర్స్‌కు స్వచ్ఛంద పదవీ విరమణకు అను మతించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రెం డు లక్షలు, ఒక లక్షకు పెంచడం చే యా లి. విధుల్లో మరణించిన అంగన్వాడీ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లాంటి సమస్యలను పరిష్కరించాలి.

# అధికారం ఎక్కడుంటే మేము అక్కడే..!

- వ్యాపారాలు పైరవీలే లక్ష్యంగా లీడర్ల పార్టీల మార్పు..!
- మెప్పు కోసం భారీగా కటౌట్ల ఏర్పాటు..!
- చౌడాపూర్ మండలంలో పలువురి రాజకీయ నాయకుల వ్యవహార తీరుపై.!
- పెదవివిరుస్తున్న మండల ప్రజలు..!
- వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు ఎందుకు చేయాలని మండి పాటు..!





చౌడాపూర్ మండలం ప్రతినిధి మే 03(నగర నిజం):రాజకీయమంటే తమ వ్యక్తిగత స్వార్థం కోసమో వ్యాపారం కోసమో కాదు ప్రజల కోసం నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకై పని చేసి ప్రజల మన్ననలను పొందడం నాడు మహానుభావులు కోరుకునేది ఇదే ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో నిత్యం ప్రజలకు సేవ చేయడం నాడు రాజకీయ నాయకులు అదృష్టంగా భావించేవారు.కానీ నేడు ఆ రాజకీయం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ రంగు పులుముకుంటుంది గత పదేళ్ల నుండి ఒక్కసారిగా గమనిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొంతమంది చిన్నపాటి రాజకీయ నాయకులు గులాబీ కండువా కప్పుకొని చౌడాపూర్ మండల వ్యాప్తంగా భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు.తమ స్వార్థం కోసం తాము చేసే వ్యాపారాల కోసం రాజకీయ నాయకుల అండదండలు ఉండాలని గులాబీ కండువాలు కప్పుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో తమదైన శైలిలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొని ఆ ఫ్లెక్సీ ల ద్వారా ప్రచారం చేసుకొని వ్యాపారలు చేసిన రాజకీయ నాయకులు కొందరైతే ఒక్కసారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు ఎక్కడున్నారో కానీ గులాబీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన రాజకీయ నాయకులు మాత్రం ముందువరుసలో ఉన్నారని చౌడాపూర్ మండల వ్యాపితంగా చర్చ జోరుగా కొనసాగుతుంది.తమ వ్యాపారాల కోసమే అధికార పార్టీ నేతల ఫోటోలు ఫ్లెక్సీలో వేయించుకోవడం సోషల్ మీడియాలో విరివిగా ప్రచారం చేసుకోవడం పై వీరి ప్రవర్తనను చూసిన నియోజకవర్గ ప్రజలు వీళ్లా ప్రజల కోసం పనిచేసే రాజకీయ నాయకులు అంటూ మండిపడుతున్నారు.ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి వలసలు వెళ్లి వ్యాపారాలు చేసుకోవడం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడం వీరికి వెన్నతో పెట్టిన విద్య అనే చర్చ కూడా కొనసాగుతుంది.ఏ పార్టీకైనా కరుడుగట్టిన కార్యకర్తలు ఉంటారు. పార్టీ కోసం అధికారంలో ఉన్న లేకపోయినా అదే పార్టీలో పని చేస్తూ ఉంటారు.కానీ పార్టీలు మారి కండువాలు మార్చి గులాబీ కండువాలనుండి రంగురంగుల కాంగ్రెస్ కండువాలను మెడలో వేసుకొని హంగామా సృష్టించే వారి పై మాత్రం పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అప్పటికప్పుడు పార్టీ మారి ఫ్లెక్సీలతో ప్రచారం చేసుకున్న వారు ముందు వరుసలో ఉంటే గత పదేళ్ల నుండి పార్టీ కోసం కష్టపడి పని చేసి అధికారంలోకి వచ్చాక ఇదేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఇక ప్రజలు మాత్రం పార్టీలు మారే వీరి తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు.బిఆర్ఏస్ నుండి కాంగ్రెస్ లోకి కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి బిజెపి నుండి బిఆర్ఏస్,కాంగ్రెస్ పార్టీల కండువాలు మార్చే నేతలు అలాంటివి మానుకోవాలని అంటున్నారు చౌడాపూర్ మండల ప్రజలు.

# దివ్యాంగుడైన పంతులు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మొనార్ దుర్గాప్రసాద్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి**



నగరనిజం న్యూస్ మే. 03జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దివ్యాంగుల సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 15 తారీకున జవహర్ నగర్ బాలాజీ నగర్ పాతబస్తీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో దివ్యాంగుడైన పంతులు పై కొందరు వ్యక్తులు దాడి చేసి కుర్చీలో ఉన్న పంతులును కింద పడేసి గాయపరిచినారు.ఈ విషయంపై దివ్యాంగుడైన పంతులు జితేందర్ శర్మ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది కానీ జవహర్ నగర్ పోలీసులు సమస్యను పరిష్కరించలేదని దివ్యాంగుల సంఘాలకు ఫిర్యాదు చేయడం జరిగింది. దివ్యాంగులతో కలిసి మళ్లీ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సైతో మాట్లాడడం జరిగింది దీనితో ఎస్సై సమస్యను పరిష్కరిస్తామని%ొ

# 4వ వార్డ్‌లోని పోచమ్మ దేవాలయం శరవేగంగా సాగుతున్న పనులు



పెద్ద అంబర్పేట్ /నగర నిజం:రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు బలిజ గూడ రోడ్డు శాంతినగర్ కాలనీలో ఉన్న పోచమ్మ దేవాలయం అభివృద్ధి పనులు కౌన్సిలర్ విద్యావిజయేందర్ రెడ్డి పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతున్నాయి. దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, పైకప్పు మెరుగుదల, విద్యుత్ వెలుగు ఏర్పాటు, భక్తుల కూర్చొనే ఏర్పాట్లు వంటి పనులు పూర్తి దశలో ఉన్నాయి.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, పోచమ్మ దేవాలయాన్ని ఆదర్శ దేవస్థానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవాలయానికి వచ్చేందుకు అనువుగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. దేవాలయ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని వెల్లడించారు.భవిష్యత్తులో దేవాలయంలో వారంవారీ పూజలు, ప్రత్యేక ఉత్సవాల నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని మరింత ఉత్తమ సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

## లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం సన్మానించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,




షాద్నగర్ ప్రతినిధి మే 2 నగరనిజం  షాద్నగర్ స్థానిక వెంకటేశ్వర కాలనీ లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే  వీర్లపల్లి శంకర్, వారిని అభినందిస్తూ భవిషత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేసారు,స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. స్థానిక ఫరూఖ్ నగర్  మండల విద్యాధికారి ఎంఈఓ  మనోహర్ సార్ విద్యార్థులను అభినందిస్తూ జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విశ్రామించరాదని పట్టుదలతో చదివితే మంచి భవిషత్తు ఉందని దానిని సాధించి తీరాలని వారిని ప్రోత్సహించారు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వి.విశ్వనాథంసార్ యాజమాన్యం అంజాద్ పాషా, తిరుపతయ్య, కవిత విద్యార్థుల విజయాల పట్ల సంతోషం వ్యక్తం చేసారు 500 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 569 ఆలియ ఉన్నిసా 547 దీప్తి సాహు545 నందిక542 కిరణ్ తేజ 539 ఆలియ బేగం, ఎమ్మెల్యే, ఎంఈఓ స్థానిక నాయకులు  ప్రధానోపాధ్యాయులు సన్మానించారు.

## నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



ఇబ్రహీంపట్నం, మే 3 (నగరనిజం) : నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నీట్-2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19  కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

## పూజశ్రీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి స్థానిక ఎంఎల్ఏ పి.సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు,మే 3(నగర నిజం) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన మల్లెపల్లి జగన్ కుమార్తె మల్లెపల్లి.పూజశ్రీ ఇంటర్ లో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి పూజశ్రీ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ, పరీక్షల్లో ఫెలయ్యామని విద్యార్థులు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఆమె సూచించారు.పరీక్షలు రాసిన తర్వాత పేలు అయినా మరోసారి పరీక్షలు రాసేందుకు వీలు ఉంటుందని ఆమె తెలియజేశారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన పిమ్మట ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా మరోసారి నిర్వహించే పరీక్షల్లో తాము ముందుండి ర్యాంకులు తెచ్చుకునే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి,విద్యార్థినిలు పట్టుదలతో చదువుకొని పాస్ అయ్యేందుకు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువులలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఇలాంటి ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆమె ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులకు సూచించారు.సబితారెడ్డితో పాటు దెబ్బడగూడ మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య,పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,బడంగ్ పెట్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి,దాసర్లపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్,డైరెక్టర్ పొట్టి ఆనంద్,పిట్టల పాండు,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,చంద్రశేఖర్,నాయకులు బండ నర్సింహ,కంద నర్సింహ,రాఘవేందర్,శ్రీను,రాఘవేందర్ గౌడ్,తుకారం,ముఖిం తదితరులు ఉన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి నర్మద



కందుకూరు,మే 3(నగర నిజం) : మండల పరిధిలోని లేమూరులో కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను శనివారం పరిశీలించిన వ్యవసాయ అధికారి నర్మద పరిశీలించారు.లేమూరు గ్రామంలో శుక్రవారం రాత్రి అకాల వర్షాలు,వడగళ్ళ వానతో నష్టపోయిన వరి పంటలను పరిశీలించిన ఆమె పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వంకు నివేదిక తయారుచేసి పంపి రైరులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు.అధికారి వెంటఎలుక కేశవ రెడ్డి,మహ్మద్,రహీమ్, గూడూరు మధుకర్ రెడ్డి,మంచాల మైసయ్య,ఎలుక యాదవ రెడ్డి,లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి,రవి తదితరులు పంట పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, డిల్లి శ్రీధర్,విఠల్ రెడ్డి మంచాల రవి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



కొండపాక మండలం, మే,3,(నగర నిజం):  మండల కేంద్రంలో గల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, పంపిణీ చేసిన గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ,కొండపాక మండల్ ఏఎంసి చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొండపాక మండల ఎమ్మార్వో దిలీప్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు  సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, పబ్బోచు వీరబ్రహ్మం, దుంపులపల్లి శ్రావణ్, అకారం సరోజ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు వివిధ గ్రామాల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్‌లో పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ స్టోర్ ప్రారంభం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్,మే, 3 ,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ జగదేవపూర్ వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శివశక్తి గ్రూప్ కంపెనీ వారి పుష్కల్ ఆగ్రో టెక్  లిమిటెడ్ స్టోర్ శనివారం ఎండి హరీశ్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా స్థిరపడాలని  ఉద్దేశంతో శివశక్తి గ్రూప్ కంపెనీ వారి పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ స్టోర్ ప్రజ్ఞాపూర్ లో నూతనంగా ప్రారంభించడం జరిగిందని, ఆయన అన్నారు.ఈ సందర్భంగా రైతులకు ఆర్గానిక్ మందులు, పెస్ట్ సైడ్ సీడ్స్, విత్తనాలు,సరసమైన ధరలకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అమ్మడం జరుగుతుందని, కంపెనీ నుండి డైరెక్ట్ స్టార్ కు డీలర్లు లేకుండా ఫెస్టి సీడ్స్  రావడంతో అందరికంటే దాదాపు 25 శాతం ధరలు తక్కువకు మా వద్ద అన్ని రకాల పురుగు మందులు, విత్తనాలు,లభించే అవకాశం ఉందని తెలిపారు. ఆంధ్ర తెలంగాణలో ఈ బ్రాంచ్ ఏడవ బ్రాంచ్ గా స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మరియు పరిసర ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మా పుష్కల్ ఆర్గోటెక్ లిమిటెడ్ సంస్థ ద్వారా రైతులకు భూస్వారం దాని యొక్క పరిమితి కూడా చెక్ చేసి రాబోయే రోజుల్లో దానికి తగ్గట్టుగా మందులు ఇవ్వడానికి కృషి చేస్తామని ఈ సందర్భంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అనూక్ బాబు,సురేష్, వైస్ ప్రెసిడెంట్ జె ఎల్ శర్మ, సురేందర్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండలంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి



కొండపాక మండలం, మే, 3,(నగరనిజం): కొండపాక మండలం కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, ఎమ్మార్వో దిలీప్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల తర్వాత నాగారం గ్రామంలో భారీ వడగళ్ల వర్షం

- భారీ ఈదురు గాలులు,వడగళ్ల వర్షంతో నేలరాలిన చేతికొచ్చిన వరి పంట
- నాగారం,పెద్దరాజమూర్ గ్రామా శివారులలో 8 ఎకరాల వరిపంట నష్టం



మే 03, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని నాగారం గ్రామంలో శుక్రవారం రాత్రి భీకరమైన ఈదురు గాలులతో కూడిన భారీ వడగళ్ల వర్షం కురిసింది.దీంతో నాగారం,పెద్దరాజమూర్ శివారులలో 8 ఎకరాల చేతికి వచ్చిన వరిపంట పూర్తిగా నేలరాలింది.సర్వం కోల్పోయిన రైతులు కేతికే రఘు,కేతికే నాగరాజు,కేతికే ఆంజనేయులు మరియు శిరిష అనే రైతులు 6 లక్షల విలువచేసే వరిపంట నష్టపోయారు.కావున ప్రభుత్వ రెవెన్యూ,వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి,మా పంట పోలాన్ని పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి నాగారం రైతులు  విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు  పేద వాడికి ఒక వరం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పామెన జ్యోతి




మొయినాబాద్ , మే03(నగర నిజం): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పామెన జ్యోతి అన్నారు. హిమాయత్నగర్ సమీపంలోని జిల్లా అధ్యక్షురాలు కార్యాలయం మొయినాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా చిలుకూరు తాజామాజీ సర్పంచ్ గునుగుర్తి స్వరూపను నియమిస్తు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీలో చైతన్యం చేసేందుకు మహిళలను పెద్ద ఎత్తున పార్టీలో చేర్పించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని చేయడం మహిళలందరూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేకూరేలా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆమె అన్నారు.

## అనాసాగరం గ్రామంలో టిఆర్ఎస్‌ను వీడి పలు కుటుంబాలు కాంగ్రెసులో చేరిక



ఖమ్మం: మే 3, ( నగరనిజం ప్రతినిధి ): నేలకొండపల్లి  మండలం  అనాసాగరం గ్రామంలో బొడ్డు జయరాజు బొడ్డు రాజేష్ బొడ్డు వెంకటేష్ అతని భార్య బొడ్డు కృష్ణవేణి వీరి కుటుంబాలు సిపిఎం పార్టీ నుండి అలాగే బొడ్డు సతీష్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో వారి కుటుంబాలతో రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి  క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంగూరి దయాకర్ రెడ్డి  సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి వారి కుటుంబానికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో అనాసాగరం కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మదర్ సాహెబ్ తుమ్మలపల్లి వెంకటనారాయణ జోకుపర్తి వెంకటేశ్వర్లు వీరి సమక్షంలో చేరటం జరిగింది.

# తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం: మే3,( నగర నిజం ప్రతినిధి):తిరుమలాయపాలెం మండలం నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు కలిసి విస్తృత పర్యటన చేసిన జిల్లా మాజీ అధ్యక్షులు తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామ మాజీ సర్పంచ్ బోడా మంచ నాయక్ తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించినారు, వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించినారు ఇస్లావత్ తండాలో ఇస్లావత్ కిషన్ కుమార్తె వివాహా కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ చావ వేణుగోపాల కృష్ణ తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న మరియు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు బోడా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టూ టౌన్ బిజెపి నేతలు మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



ఖమ్మం: మీ, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగారపు కిషన్ రెడ్డి ఆదేశానుసారం జనగణనలో భాగంగా కులగణన నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాని మోడీ క్యాబినెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపుమేరకు 2వ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి జిల్లా బిజెపి కార్యాలయంలో పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్ మేకల నాగేందర్ దాసరి మధు జ్వాలా నరసింహారావు దొడ్డపనేని అప్పారావు తాజ్ నూత్ భద్రం నల్లగట్టు ప్రవీణ్ మహేందర్ సింగ్ కృష్ణ చారి పాశం శ్రీనివాసరెడ్డి రుద్ర గాని మాధవ్ గౌడ్ సురేష్ గౌడ్ రవి గౌడ్ సుదర్శన్ దాసరి వీరభద్రం మధు లక్ష్మయ్య తదితర ఖమ్మం టూ టౌన్ నాయకులూ పాల్గొన్నారు.

# దళితులపై మతోన్మాద దాడులను ఖండించండి

- దాడికి పాల్పడిన వారిప్కై ఎస్సీ , ఎస్టీ అట్రాసిటి కేసు నమ్మోదు చేసి కఠినంగా శిక్షించాలి అని కోరిపల్లి శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు,
- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



దళితులపై జరుగుతున్న దాడులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కోరారు . ఖమ్మం అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు . తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో చేర్యాల మండలం వేచరేణి గ్రామం ఎల్లాదాస్ నగర్ ఎస్సీ ఉపకులం బేడ బుడగ జంగం యువకుడు ఉపిది అజయ్ అనే దళిత యువకుడు ఆంజనేయ స్వామి దేవాలయంలోకి ప్రవేశించి దండం పెట్టుకున్నందుకు అంటరాని వాడు ఆలయంలోకి ప్రవేశించాడనే నెపంతో మతోన్మాద ఉన్మాదులు ఆ యువకుడి పై దారుణంగా దాడి చేసి బట్టలు విప్పి వీధుల్లో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేశారు . దేవాలయం ముందు కట్టేసి కొట్టారు చెప్పలేని బూతులతో తిడుతూ చిత్ర హింసలకు గురిచేశారు . దళిత యువకుడు పై దాడిచేసి హింసించిన మతోన్మాద గుండాలను తక్షణమే అరెస్టు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు . దళితులపై జరుగుతున్న దాడులను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు . బేడా బుడగ జంగం ఖమ్మం జిల్లా అదధ్యక్షులు చిన్నగంగయ్య , డక్కలి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు దేవిడ్ రాజు , ఎమ్మార్పీఎస్ టి యస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు , మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అదధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ లు మాట్లాడుతూ తెలంగాణలో మతోన్మాద శక్తులు ఉత్తర ప్రదేశ్ బీహార్ తరహాలో దళితులపై దాడులు చేస్తున్నారని గుర్తుచేశారు . ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో అశాంతిని సృష్టించాలని కొంతమంది మతం ముసుగులో దళితులను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వం మతోన్మాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు . దళితులపై జరుగుతున్న దాడులను సంఘటితంగా అరికట్టాలని వారు సూచించారు . దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా దళిత సంఘాలు ఐక్యంగా పోరాడుతాయని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీఎంహెచ్పీ జిల్లా నాయకులు జంగం వెంకయ్య మాదిగ , కుక్కల కృష్ణ మాదిగ బచ్చలకూరి శ్రీనివాసరావు పొంగు వెంకటేశ్వర్లు పుల్లూరి శ్రీనివాస్ తగరం నాగరాజు తగరం శ్రీ హర్ష తగరం వెంకటేశ్వర్లు తగరం సత్యం పుల్లూరి గౌతమ్ తగరం ఉపేందర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ పదవ తరగతి విద్యార్థులు సృష్టించిన ప్రభంజనం



- విద్యార్థుల విజయోత్సాహ ర్యాలీ
- విద్యార్థుల విజయమే ఈ విజయోత్సవ ర్యాలీ ఏజీఎం టి.సతీష్
- తల్లిదండ్రులు ,ఉపాధ్యాయ బృందం, మేనేజ్మెంట్, సహకారంతో ఫలితాల ప్రభంజనం ప్రిన్సిపాల్ ఉమా

దిల్‌సుఖ్‌నగర్, మే, 3( నగర నిజం) : దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల పదోతరగతి ఫలితాలు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభను సత్తా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసిన విద్యా సంస్థగా శ్రీ చైతన్య స్కూలు మరోసారి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాయి. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులతో విజయోత్సాహ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని దిల్ సుఖ్ నగర్ జోనల్ ఏజీఎం టి.సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజీఎం టి.సతీష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా వి. రాజశ్రీ 594 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అదేవిధంగా ఎ. విశ్వనాథ్ 585, యు. గ్రూష్మ 584, ఎమ్. లోహిత లక్ష్మి 581 మార్కులతో మెరిశారని చెప్పారు. 575కి పైగా ఎనిమిది మంది, 550కి పైగా 41 మంది, 500కి పైగా 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, మొత్తం ఉత్తీర్ణత శాతం 99.15గా నమోదైనట్టు పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలతో పాటు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. విజయాన్ని సాధించిన విద్యార్థులను, వారికి మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్ ఉమా, డీన్ శ్రీను, ఏఓ మల్లేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ నవీన్, పదోతరగతి ఇంచార్జ్ శివకుమారి, ఐపీఎల్ ఇంచార్జ్ పద్మజా, ప్రైమరీ ఇంచార్జ్ జెరీనా, పీఈటీలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ర్యాలీలో పాల్గొని విజయోత్సవాన్ని వ్యక్తం చేశారు.





# హరితసేన ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్బంగా మొక్కలు నాటిన జయన్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ కల్లెపు నవీన్ రావు



మర్కుక్ మండలం, మే, 3,(నగర నిజం): పుట్టినరోజు రోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఛాలెంజ్ హరితసేన లో భాగంగా సిద్దిపేట జిల్లా హరితసేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావ్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం లోని అంగడి కిష్టాపూర్ గ్రామంలోని దుర్గా మాత దేవస్థానం పరిధిలో మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉంది అని కల్లెపు నవీన్ రావు అన్నారు.అదే విదంగా పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటి దుర్గ మాత దేవాలయ నిర్మాన పనుల కోసం 75 వేల రూపాయల చెక్కును అందచేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మా గోదాముల అమలీలతో మొక్కను నాటి పుట్టినరోజు సంబరాలు చేసుకోవడమే కాకుండా మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అందరికి చెప్పడం జరిగింది. వేడుక ఏదైనా మొక్కను నాటే సంస్కృతి నేటి యువతరం అలవారుచుకోవాలి అన్నారు. మంచి ఆక్సీజన్ కావాలాన్న, ప్రకృతి ని కాపాడుకోవాలాన్న మొక్కలు నాటాలని కోరారు. ఇంతటి మంచి కార్యక్రమం లో అవకాశం కల్పించిన జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ అనిల్ మొగిలి, తాజా మాజీ సర్పంచ్ రాములు గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



- మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి

మహేశ్వరం మే, 03 (నగరనిజం):నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాబ్ సిటీ సబ్ స్టేషన్ లో అదనపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయుట కొరకు (ఆదివారం) నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫ్యాబ్సిటీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ సంస్థకు పరిశ్రమల యజమానులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



మే 03,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి జర్నలిస్ట్ నరేష్,లావణ్య దంపతులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. వివాహ వార్షికోత్సవ వేడుకల పేరుతో అనవసరమైన ఖర్చు చేయకుండా దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి శరత్ చంద్ర,సిహెచ్ఓ పరాంకుశం మరియు ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వివాహ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న కోన రాజశేఖర్



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామనికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ నరేష్,లావణ్య వివాహ వార్షికోత్సవ వేడుకలో జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్రం మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి, కోన రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం నరేష్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలానికి చెందిన రిపోర్టర్లు రాజేందర్ గౌడ్,రఘువిర్,ఎల్లస్వామి,ప్రశాంత్ పాల్గొన్నారు.

# యువత క్రీడలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



మహేశ్వరం మే, 03 (నగరనిజం). :శరీరానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని మహేశ్వరం సీఐ హెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని కోళ్ళపడకల్ గ్రామంలో శనివారం కేపీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్ నైన్ ను సిఐ వెంకటేశ్వర్లు టాస్ వేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న యువత క్రీడల వైపు మొగ్గ చూపి నైపుణ్యాన్ని వెలికి తీసుకోవాలని ఆయన యువతకు సూచించారు. క్రీడలతో స్నేహభావంతో పాటు శరీర పటుత్వానికి ఎంతో దోహదం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమగల చంద్రయ్య నందిగామ నర్సింహ్మా చేపంగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థ లేకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- మాజి శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం మే, 03 (నగరనిజం) :దళారీ వ్యవస్థకు చోటు లేకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో మంజూరైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళారీ వ్యవస్థకు చోటు లేకుండా లబ్ధిదారులకు సమయానికి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ధైర్యం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉండేందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ జడ్పిటిసి యాచారం జంగయ్య దేప భాస్కర్ రెడ్డి చేపంగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టికాలను వేసిన పశువైద్యాధికారులు



(నగర నిజం ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని పిప్పడ్ పల్లి, నాగన్ పల్లి గ్రామాలలో గాలికుంటు వ్యాధి సోకకుండా శనివారం పలు ఆవులు,ఎద్దులు,లేగా దూడలు,గేదెలకు పశు వైద్యాధికారులు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది,ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూతమ పశువులు,జంతువులకు ఎటువంటి వ్యాధులు సోకిన వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించి వాటి నుండి కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పాండ్యన్,ఓఎస్ఏంఎ ఘూని , గోపాల మిత్రలు, కె.బాబయ్య,శివకుమార్,సుఖేశ్ పాల్ ఎల్ఎస్ఏ, రైతులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం



మొయినాబాద్, 03 (నగర నిజం):మొయినాబాద్ మండల చౌరస్తాలో చేవెళ్ల ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. జన గణనతో పాటు కుల గణనకు ఆమోదం తెలిపినందుకు మోడీగారికి మన తెలంగాణా ప్రజల తరుపున ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఓబిసిమోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. వారితోపాటుగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ తోక అంజన్ కుమార్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ రాష్ట్రా కౌన్సిల్ మెంబెర్ ప్రభాకర్ రెడ్డి ఓబీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మోరానర్సింహా రెడ్డి, మాధాపురం శ్రీకాంత్ బిజెపి మండల్ అధ్యక్షులు, అశోక్ యాదవ్, రాష్ట్రా, జిల్లా, మండల్ మరియు గ్రామ స్థాయి పాల్గొన్నారు. కార్యక్రమం లో ఓబీసీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పట్లాడుతు సమాజంలోని అన్ని వర్గాల వాస్తవ స్థితిని అర్థం చేసుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.కుల గణన ఆధారంగా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ఓబీసీలకు మరిన్ని అవకాశాలు లభించేందుకు ఇది దోహదం చేస్తుంది.దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నదే భారతీయ జనతా పార్టీ ధ్యేయం.ఈ గణన దేశాన్ని విభజించేందుకు కాదు సమగ్ర అభివృద్ధికి భద్రమైన పునాది వేసేందుకు అవసరం.ఇది రాజకీయ లబ్ధి కోసం కాదు పాలనా పారదర్శకతను సాధించేందుకు తీసుకున్న నిర్ణయం అని వివరణ ఇచ్చారు.

# తెలంగాణ ప్రభుత్వం చేసింది కులగణన కాదు.. కేవలం కుల సర్వే



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ మే 3 (నగర నిజం న్యూస్ ): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టనున్నట్లు కొద్ది రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. జనాభ లెక్కలతో పాటు కులగణన కూడా చేస్తామని వెల్లడించింది. అయితే కేంద్రం కులగణన చేపట్టడం కాంగ్రెస్ పార్టీ ఘనతే అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేని మోడల్‌గా తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తాజాగా ఈ విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.తెలంగాణ ప్రభుత్వం చేసింది కులగణన కాదు.. కేవలం కుల సర్వే అని ఆయన అన్నారు. ఆ కులసర్వే కూడా తూతూ మంత్రంగా చేశారని ఎద్దేవా చేశారు. ముస్లింలను బిసిలలో కలపడం రాజ్యాంగా విరుద్ధమని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో మొదటిసారి కులగణన జరగబోతోంది. సమగ్రమైన బిసి కులగణన చేపట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణనే జరగలేదు.. అలాంటప్పుడు రోల్‌మోడల్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన జరిగితే చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

# యాదగిరీశుని రోజు వారీ ఆదాయం రూ. 33,24,451 /-



యాదగిరిగుట్ట మే 3 (నగరనిజం న్యూస్ ) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఒక రోజు శనివారం ఆదాయం 33 లక్షల 24 వేల 451 రూపాయలు గా ఉందని దేవస్థానం ఒక ప్రకటన లో తెలిపింది.శ్రీ స్వామి వారికి శనివారం 1900 మందిభక్తులు తలనీలాలు సమర్పించారు.కళ్యాణ కట్ట 95,000/- ప్రధాన బుకింగ్. 1,80,000/- కైంకర్యములు 2,801/-సుప్రభాతం. 14,300/-బ్రేక్ దర్శనం.2,55,300/-వ్రతాలు 2,04,000/-వాహన పూజలు 8,200/- దర్శనం 4,05,000/-,ప్రచారశాఖ 18,000/-పాతగుట్ట 33,560/- కొండపైకి వాహన ప్రవేశం 4,15,500/-యాదఋషి నిలయం 1,20,290/-సువర్ణ పుష్పార్చన 53,400/-శివాలయం 7,600/-శాశ్వత పూజలు. 10,000/-పుష్కరిణ 1,550 /-ప్రసాదవిక్రయం 13,00,620/- లాకర్స్ 200/-అన్నదానం 139,130/-లీజెస్ 60,000/- .

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ఫుట్‌బాల్ ప్రోత్సాహక అవార్డు



హైదరాబాద్ మే 3 (నగరనిజం న్యూస్ )అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) వార్షిక అవార్డుల దినోత్సవం 02.05.2025 న భువనేశ్వర్ లో జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణలోని హైదరాబాద్లో ఫుట్ బాల్ ను ప్రోత్సహించడంలో, ప్రోత్సహించడంలో విశేష కృషి, సహకారం అందించినందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణను అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఏఐఎఫ్ఎఫ్ వార్షిక అవార్డుల దినోత్సవం సందర్భంగా సత్కరించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలా దేవి ఐఎఫ్ఎస్ ఈ అవార్డును అందుకున్నారు.ఏఐఎఫ్ ఎఫ్ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏఐఎఫ్ ఎఫ్ అధ్యక్షుడు కల్యాణ్ చౌబే, ఒడిశా గౌరవ ఉపముఖ్యమంత్రి కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ఒడియా భాషా సాహిత్యం, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర సభ్యులు అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనీ బాలాదేవి, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ తెలంగాణ ఫుట్ బాల్ కు దక్కిన గౌరవం, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి తెలంగాణ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఏఐఎఫ్ఎఫ్ కు తెలంగాణ ప్రభుత్వం తరపున వీసీ అండ్ ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

- ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పకుండా మెడలు వంచి తీరుతాం
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



హైదరాబాద్ మే 3 (నగర నిజం న్యూ స్) ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు.హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది.కానీ ఈ ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ గారు స్వయంగా మంజూరు చేసిన ప్రాజెక్టు ఇది.అంతేకాకుండా, గడ్కరీ గారే స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు కూడా ఇదే నాన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు ఉప్పల్ అభివృద్ధికి రూ. 600 కోట్లు టాయించారు.కేంద్రం రూ. 600 కోట్లు ఇవ్వగా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సహాయనిరాకరణకు ఉదాహరణ.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో, భూసేకరణను 6 నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగింది.కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారు కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యంసీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వంవాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యంనష్టపరిహారం చెల్లింపులో జాప్యంగతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోందని విమర్శించారు..గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు, ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి.మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు హైదరాబాద్ వస్తున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి, ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది.ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పకుండా మెడలు వంచి తీరుతా మన్నారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డమీది అనురాధ గౌడ్



హైదరాబాద్ మే 3 (నగర నిజం న్యూ స్) జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది అనురాధ గౌడ్ నియమితులయ్యారు ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గడ్డమీద సుజాతకు బీసీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రానంబ్ అందజేశారు. అనురాధ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలుగా గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు గత 40 సంవత్సరాలుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో క్రియాశీలక కార్యకర్తగా రాణిస్తు తనకంటూ గుర్తిం పొందారు. మహిళలకోశం ఆమె చేస్తున్న సే గుర్తించి ఆమెను జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగినది. బిసి మహిళలకు ఉపాధి అవకాశాలు, రాజకీ యంగా మహిళా హక్కుల కోసం తన్యవంత పోరాటం చేస్తానని అనురాధ గౌడ్ తెలిపారు . తనమీదగల నమ్మకతో తనకు ఈ పదవిఉని అప్పగించినందులకు ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బీరప్ప స్వామి బోనాల ఊరేగింపు మహోత్సవం



(నగర నిజం ) అందోల్ నగర నిజం రిపోర్టర్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప స్వామి జాతర మహోత్సవంలో భాగంగా శనివారం బోనాల ఊరేగింపు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,గొల్లబీర్లా ఒగ్గుకథ కళాకారులు డోలు వాయిద్యాలతో పిల్లలు,పెద్దలు,యువకుల ఆటపాటలతో పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు బీరప్ప స్వామికి బోనాలను సమర్పించారు,ఈ సందర్భంగా జాతర ప్రారంభం నుండి ముగింపు వరకు ఆలయ సన్నిధిలో అన్నప్రసాదావితరణ గావించడం జరుగుతోందని,అలాగే 14వ తేదీఆదివారం బీరప్ప స్వామి కామరతిదేవి ల కళ్యాణం నిర్వహించనున్నట్లు గొల్ల కురుమ సంఘం సభ్యులు తెలిపారు.

# శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



నగర నిజం రిపోర్టర్ శీను రాయికోడ్ లోని వీరభద్రేశ్వర ఆలయ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొట్లకుంట సంగమేశ్వర్ కూతుర్ల నూతన వస్త్రధారణ శుభాకార్యం లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరయ్యారు. చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు.ఇదే ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు సందీప్ స్వామి కుమారుల నూతన వస్త్రధారణ బిఆరఎస్ పార్టీ నాయకులు విచ్చేసి చిన్నారులు సంగమేశ్వర్, నందకిశోర్ లను అక్షింతలు వేసి దీవించారు.విచ్చేసిన అతిధులు సందీప్ స్వామి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్, నాయకులు తుకారం, శంకర్ మారుతీ, సంగమేశ్వర్,అబేద్ మియా, మల్లేష్, కిష్టారెడ్డి, బసవరాజ్, మల్లు పటేల్, ఆబేద్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంతుల వెలుగుల్లో రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం

- గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్,మే, 3 ,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం 3 వ రోజుకు చేరుకుంది,ఈ సందర్భంగా పురోహితులు నందబాల శర్మ మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన దేవాలయం నిర్మించి రేణుకా ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం వైభవంగా కొనసాగుతుందని ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- 20న జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలి
- జీపీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు గ్యారా పాండు
- యాచారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, మే 3 ( నగరనిజం ) : 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు గ్యారా పాండు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేస్తుందన్నారు. ఈ విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని, ఈ విధానాలను తిప్పికొట్టాలని కోరారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలన్నారు. స్థానిక సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కేటాయించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందిని కూడా 2వ పీఆర్సి పరిధిలోకి తీసుకోవాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు నిర్ణయించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జియో నెంబర్ 51 ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత కేటగిరి అన్నిటిని కొనసాగించాలన్నారు. కారో బార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. అనారోగ్యానికి గురైన చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండాల బ్రహ్మయ్య, యాచారం మండల కన్వీనర్ చందునాయక్, జిల్లా నాయకులు పోచమని కృష్ణ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు బోడ కృష్ణ, గ్రామపంచాయతీ కార్మికులు జంగయ్య, శంకర్, రాజు, పాండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లిలో నీటికీ కరువు

- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ నరహరి.
- సెక్రటరీ తీరుతో గ్రామంలో పలు సమస్యలు.
- ఎస్ బి ఎం నిధులు సైతం అందకుండా చేసాడు.



శంకర్‌పల్లి మే.3( నగర నిజం)ఎండాకాలం రావడంతో గ్రామాలలో నీటి కష్టాలు మొదలయ్యాయి. అసలే గ్రామాలలో పాలన లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఉన్న గ్రామ పంచాయతీ సెక్రటరీలు వారు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడంతో ప్రజల కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.సంకేపల్లి గ్రామంలో ఒకటవ వార్డుకు సంబంధించి నీటి కష్టాలు గురించి పంచాయతీ సెక్రెటరీ నరహరికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరహరి తనకు నచ్చిన విధంగా ఉంటాడు అని ఏదైనా సమస్య గురించి చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కొడితే కొట్టండి అని అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు అని గ్రామస్తులు అంటున్నారు.

**స్వచ్ఛ భారత్ మిషన్ కింద వచ్చిన డబ్బులు సైతం వెనక్కి.**

కేంద్ర ప్రభుత్వం పేదవారికి బాత్రూంలు కట్టుకోవడానికి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12000 ( పన్నెండు వేలు)ఇచ్చింది. అయితే కొంతమందికి నిధులు రావటం ఆలస్యం అయ్యింది. ఘత నెలలో వారికి నిధులు వస్తే అలాంటి వారు ఈ ఊరిలో ఎవరు లేరు అని వెనక్కి పంపడంతో లబ్దిదారులు మీడియాను ఆచరించారు. దీనిపై చర్యలు తీసుకుని మా డబ్బులు మాకు ఇచ్చేలా చేయమని ప్రాదేయపడ్డారు.నరహరి తీరు వల్ల గ్రామంలో చాలా సమస్యలు వస్తున్నాయని అని ఇప్పటికైనా సెక్రెటరీ నరహరి పైన పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి అని, మమ్మల్ని నీటి కష్టాలనుంచి కాపాడండి అంటూ పై అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు శాలువాలుతో సన్మానం





బడంగ్పేట్ మే 3 (నగర నిజం)ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు శాలువాలుతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కార్తిక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి అందజేయడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తారన్నారు. రిపోర్టర్ అనే వ్యక్తి లేకపోతే ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఎవరికీ తెలియదన్నారు. వారిని ఈ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ రోజు సన్మానించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ కమిటీ సభ్యులు, మీర్పేట్ %ూ= ణ×+×% స్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కురుమలు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



శంకర్ పల్లి మే03 (నగర నిజం)కురుమలు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం పేర్కొన్నారు. శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుని శనివారం బండమీది వెంకటయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనపై నమ్మకంతో మండల కురుమ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గాను ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా కురుమల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నర్సింలు,కురుమ సంఘం నాయకులు మొంద్యాగు చెన్నయ్య, భయానంద్, సత్యం, బీర్ల నరసింహులు, వెంకటేష్, ఐలయ్య, చెందిప్ప మహిపాల్, శ్రీనివాస్, ఒగ్గు మల్లేష్, సంజీ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లొంక నర్సింలు జన్మదిన వేడుకలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 3 :వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలోశంకర కంటి ఐ ఆస్పత్రి సౌజన్యంతోకంటి వైద్య శిబిరం, తాండూరు మండలం అంతారంలో రక్తదాన శిబిరాన్ని ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ ఎన్ ఆర్ యువసేన వ్యవస్థాపకులు, జనహృదయనేత లొంక నర్సిములు జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలషులు, యువసేన సభ్యుల ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సన్మానించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి..జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా మొక్కలు నాటారు.ఈ వేడుకలలో మాజీ జడ్పిటీసీ దారాసింగ్, తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, మాజీ ఎంపీటీసీ శాంతు,తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్, పెద్దేముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎస్పీ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మే 15న హైదరాబాద్‌లో మత్స్యకారుల మహాధర్నాని జయప్రదం చేయాలి

- గొల్ల చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని కూల్చి వేయండి
- లేదంటే సంఘం ఆధ్వర్యంలో కూల్చివేస్తాం
- సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ స్పష్టీకరణ....






నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 3 :మత్స్యకార్మిక సమాఖ్య దేశవ్యాప్తంగా మత్స్యరంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మే 15, 2025 తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మత్స్యకారులు మహాధర్నాని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పీపుల్స్ కళాశాలలో నియోజకవర్గ మత్సకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మత్స్యకారులకు వృత్తి రక్షణ, ఉపాధి, జీవిత భద్రత కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మత్స్యకారులు సరియైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో అనేక ఇబ్బందులు పడుతూ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం కేటాయిస్తున్న లక్షల కోట్ల బడ్జెట్లో బడా పెట్టుబడిదారులు, సంపన్న వర్గాలకి రాయితీలు, ఫలాలు అందుతున్నాయని, మత్స్య కారులకు బడ్జెట్ కేటాయింపులో న్యాయం దక్కట్లేదని అన్నారు.అదేవిదంగా తాండూర్ పట్టణంలోని గొల్ల చెరువు తూములు, అలుగులని రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ ఆధ్వర్యంలో తాండూర్ మత్సకారులు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. దింతో రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చెరువులో నిర్మాణం చేపడుతున్న పనులను నిలిపి వేయాలని పేర్కొన్నారు. చెరువులో ఉన్నటువంటి పూడికతీత, గుర్రపు డెక్క, పెన్సింగ్ తదితర పనులని నిర్వహించాలని అన్నారు.లేనిపక్షంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో తామే కూల్చివేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. తాండూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి చెరువులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కారుల సంఘం అధ్యక్షులు అబ్బనీ బసయ్య, తాండూర్ పట్టణ మత్స్యకార సంఘం అధ్యక్షులు నరహరి, నియోజవర్గ అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రాములు, మంతటి రాజు, జి శివకుమార్, ఉప్పరి నర్సిములు, పల్లె రాములు, జంగం చంద్రయ్య,లాలప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్

- శాంతి భద్రతల పరిరక్షణ లో భాగముగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ
- జిల్లా ఎస్పీ . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపియస్




మెదక్ బ్యూరో/ నగర నిజం: భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి మెదక్ జిల్లాకు రావడం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ గారి ఆదేశానుసారం ఈరోజు మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ గారి ఆధ్వర్యంలో మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఏఆర్ డియస్పి . రంగా నాయక్ మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఇన్చార్జులు జాప్యం చేయరాదు

- తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి...



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్, మే 3 ):మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధి రాజస్వ మండల అధికారి యావపూర్ గ్రామంలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వారు తెలియజేస్తూ తూప్రాన్ సెంటర్ ఇంచార్జ్ నకు ప్రతి రోజూ 500 క్వింటాల్ చొప్పున వడ్లు కొనుగోలు చేయాలనీ సూచించారు. ముఖ్యంగా ప్రతి సెంటర్ లో ప్రతి రోజు 500 క్వింటల్స్ చొప్పున కాంటా పెట్టాలని అదే లక్ష్యంతో వడ్ల కొనుగోలు ఏర్పాటుచేసిన సెంటర్ ఇంచార్జ్ లు పూర్తి చేయాలనీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెను వెంటనే.. ట్రాక్టర్ లలో రైస్ మిల్స్ కు తరలించలని వడ్ల కొనుగోలు విషయంలో జాప్యం చేయరాదని ఆదేశించారు. ఇందులో ఎమ్మార్వో విజయలక్ష్మి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, ఆర్ఐ. ప్రేమ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాలు

- నోటీసులు ఇచ్చినా.. ఆగని నిర్మాణాలు..
- కానరాని పంచాయతీ అధికారులు.



మెదక్. బ్యూరో/ నగర నిజం: సంగారెడ్డి/పటాన్ చెరు, మే 3:సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం గ్రామ పంచాయతీలో భవనాల అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చినా.. యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ నుంచి జీ ప్లస్ టూ అనుమతులు తీసుకొని ఐదు, ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు చేస్తూ బిల్డర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామస్తుల నుంచి పలుమార్లు ఫిర్యాదులు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.ఇంద్రేశంలోని పీఎన్ఆర్, ఆర్కే, నవ్య కాలనీల్లో అనుమతికి మించి నిర్మాణాలు జరుగుతుండటం తెలిసిందే. అయితే వాటిపై అధికారులుకేవలం నోటీసులు మాత్రమే జారీ చేస్తూ%ో% తరువాత ఏ చర్యలూ తీసుకోవడం లేదని ప్రజలు అధికారులపై తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం జరిగిన తర్వాత నోటీసులిచ్చి ప్రయోజనం.. ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కొంతమంది బిల్డర్లు బలమైన రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకుంటూ నిర్మాణాలు చేపడుతున్నారు. వారిపై అధికారులు కూల్చివేత చర్యలు తీసే స్థాయిలో ఉండరు. పంచాయతీ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండటం వల్ల వారు తమ కర్తవ్యం నిర్వహించలేకపోతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇంద్రేశం పరిధిలో అనుమతులు రెండు అంతస్తులకు మాత్రమే ఇవ్వబడినప్పటికీ, ఐదు, ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇది స్పష్టమైన చట్టవ్యతిరేక చర్య. కానీ వీటి వెనక ఉన్న బలమైన శక్తులు ఎవరు? ఎవరి అండతో ఇంత ధైర్యంగా నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థుల ప్రశ్నిస్తున్నారు. దీనిపై జిల్లాస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టర్ ను కోరుతున్నారు.ఇంద్రేశం గ్రామ పంచాయతీ అధికారుల వైఖరి ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా, కనీసం స్పందన లేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చి కూల్చివేతలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

# వేసవిలో వడదెబ్బకు జాగ్రతలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



మెదక్ బ్యూరో/ నగర నిజం::వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పెరుగుతుండడంతో, వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదం కూడా పెరుగుతున్నదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల మధ్య ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించడం అత్యవసరమని కలెక్టర్ సూచించారు.వడదెబ్బ ప్రభావానికి బయట పనిచేసే ప్రజలతోపాటు, ఇంట్లో ఉండే వృద్ధులు, చిన్నారులు కూడా లోనవుతారని పేర్కొన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ ప్రాణాపాయంగా మారే అవకాశముందని కలెక్టర్ హెచ్చరించారు.చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. టోపీ, గొడుగు వాడటం, చక్కటి రంగుల సున్నితమైన దుస్తులు ధరించడం మంచిదన్నారుమధ్యాహ్న వేళ బయటకు వెళ్లవద్దని ఎండ తీవ్రంగా ఉండే మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకూడదన్నారు. అత్యవసరంగా వెళితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ పేర్కొన్నారు.తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలనీ,పిల్లలు మరియు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ అవసరం అని,ఈ వర్గాల వారు ఎండలో ఉండకూడదన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉంచడం మంచిదనీ సూచించారు.
విశేషంగా మందులు తీసుకుంటున్నవారు డాక్టర్ సూచనల మేరకు వాటిని తీసుకోవాలన్నారు.జిల్లాలోని ప్రజలు సూచనలను పాటిస్తే, వేసవిలో వడదెబ్బ వంటి సమస్యలను నివారించవచ్చునితెలిపారు



**గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన భేరి రామచంద్ర యాదవ్, బిల్డర్ ప్రసాద్ యాదవ్, అందేలా కుమార్ యాదవ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**

మెదక్ బ్యూరో/ నగర నిజంరెజ్లింగ్ క్రీడాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ఫతేమైదాన్ క్లబ్ లో గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను అసోసియేషన్ నాయకులు అసోసియేషన్ ఛైర్మెన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగాసన్మానించారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాల్లో రెజ్లింగ్ క్రీడాకారుల కోటాను నిషేదించారని... దానిని పునరుద్ధరించాలని కోరారు. రెజరర్లు శరీరకాంగ దృఢంగా ఉంటారని... పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అలాగే రెజరర్లు పోటీలలో పాల్గొనడం వల్ల చదువుల్లో వెనుకబడుతున్నారని... అటెండెన్స్ లేని కారణంగా వారిని ఎగ్జామ్స్ రాయించడానికి కూడా అనుమతించడం లేదని తెలిపారు. వారికి అటెండెన్స్ లో మినహాయింపు ఇవ్వాలని... అలాగే యువ రెజరర్లకు ఉన్నత చదువులు చదవడానికి తన వంతు సహకారం అందిస్తామని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ గడ్డం శ్రీనివాస్ యాదవ్ చాలా మంచి నాయకత్వం లక్షణాలున్న మనిషన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా నియమాతులైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి పోరాటపటిమ గల వ్యక్తిని ఎన్నుకున్నారని ఆయన రెజ్లింగ్ క్రీడాకారుల పట్ల అంకితభావంతో పనిచేసి వారికి తగిన విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించాలి కుస్తీ పోటీ ఆసక్తి గల యువతి యువకులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి వారికి కోచింగ్ సమయంలో దాదాపు నెలకు వేలు ఖర్చు వస్తుంది ప్రభుత్వం పూర్తిగా మద్దతు తెలిపాలి కుస్తీ పోటీ క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా ఉద్యోగ లో అవకాశాలు కల్పించాలి అని అన్నారు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి లెవెల్లో ఈ క్రీడాన్ని ప్రభుత్వాలు ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి సంతోష్ యాదవ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సింగ్, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్,వైస్ చైర్మన్ షేక్ సలాం బిన్ అబ్దుల్లా, జనరల్ సెక్రటరీ నజీర్ కుల్లాకి, ట్రెజరర్ ఖాలెద్ బామస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అస్లాం జాయింట్ సెక్రటరీ లింగం తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో : నగర నిజం, 03 మే -2025వేసవి లో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాదు.. ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే.. ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందని, వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే, శరీరానికి తగినంత నీరు అందించడం, ఎండ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవడం,తేలికైన దుస్తులు ధరించడం, మధ్యాహ్న వేళలో బయటకు వెళ్లకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే గొడుగు , వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం ముఖ్యం.

**వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:**

శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోండి:వేసవిలో శరీరానికి తగినంత నీరు అందించడం చాలా అవసరం. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి, ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు వంటివి. ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి వడదెబ్బ తగలవచ్చు. కాబట్టి, నీడలో ఉండటం, టోపీ, గొడుగు వంటివి ఉపయోగించడం, సూర్యరశ్మిని నిరోధించే దుస్తులు ధరించడం మంచిది.
తేలికైన దుస్తులు ధరించండి:వేసవిలో తేలికపాటి వస్త్రాలను ధరించడం మంచిది. రంగుల దుస్తులను ధరించడం వల్ల సూర్యరశ్మి శరీరంపైకి ఎక్కువగా పడుతుంది. మధ్యాహ్న వేళలో ఎండ చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఆ సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదు. వీలైతే ఉదయం, సాయంత్రం గాలి చల్లగా ఉన్నప్పుడు బయటకు వెళ్లడం మంచిది. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోండి:వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లలు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ:పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. వీలైనంతవరకు ఇంట్లోనే ఉంచడం మంచిది.మందులు సక్రమంగా తీసుకోండి:ఏదైనా మందులు తీసుకుంటున్నట్లయితే, డాక్టర్ సూచనల ప్రకారం మందులు తీసుకోవడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.

# కోహెడ మండలం శనిగరం గ్రామంలో అధునాతన పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

- ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు..



మెదక్. బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట జిల్లా ధాన్యం తరలింపు వాహనాల ఇబ్బంది లేకుండా చూసుకోవాలని , రైతులకు ధాన్యం పేమెంట్ వెంటవెంటనే పడేలా జాగ్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ఆటోమేటిక్ పాడి డ్రయ్యర్ క్లీనర్ అధునాతన యంత్రాన్ని శనిగరం లో ప్రారంభించుకోవడం జరిగింది ఎక్కువ వరి ధాన్యం కొనుగోలు ఉన్న ప్రాంతంలో ఈ యంత్రాలు అందిస్తున్నాంశనిగరం ప్రాజెక్ట్ దగ్గర ఉండడంతో ఇక్కడ వరి ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉంటుందిశనిగరం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీస్తే వరి అధికంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి..ఇంటిగ్రేట్ స్కూల్ టెండర్ ఐపోయింది..పనులు కూడా ప్రారంభం అవుతున్నాయి..180 కోట్లతో కోహెడ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ప్రారంభం కానున్నాయిశనిగరం కి బస్సు కావాలని అడిగారు త్వరలోనే ఏర్పాటు చేస్తాంమీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాంకొత్త యంత్రాలు కాపాడుకోవడానికి 5 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేస్తున్నాంఅకాల వర్షాలు వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా తాటిపత్రులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాంతేమ శాతం మంచిగా ఉంటే త్వరగా ధాన్యం కొనుగోలు జరుగుతుందికొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళా సంఘాలకు ధన్యవాదాలువంటి మామిడి దగ్గర వెజిటబుల్ మార్కెట్ మాదిరి శనిగరం వద్ద చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తాంఫిష్ మార్కెట్ వచ్చి పోయే వారు కొనుక్కునేలా ఏర్పాటు చేస్తాంఫిషరీస్ సంఘాలు అక్కడే చేపలు అమ్ముకోవాలిమహిళా సంఘాల తరుపున రైస్ మిల్ ఇవ్వాలని కోరుతున్నారు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు రైస్ మిల్ ఇవ్వాలని పరిశీలన ఉంది.. అలాంటిది ప్రారంభమైతే మొదట ఇక్కడే రైస్ మిల్ ప్రారంభిస్తాం అన్నారు.

## బండరావిరాల,బాచారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం










అబ్దుల్లాపూర్‌మెట్ ,మే,3( నగరనిజం) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బండరావిరాల, బాచారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు చామ కృష్ణారెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండలం వ్యవసాయ అధికారి పల్లవిముఖ్య అతిథులుగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రైతులకు వరి కొనుగోలు విధానం, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు.వారి మాటల్లో, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తుందని, తగిన మద్దతు ధరలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్లకు సంబంధించి ఏ గ్రేడ్ రకం వరికి క్వింటాలకు రూ.2,320, సాధారణ రకం వరికి రూ.2,300 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు. అదనంగా, సన్న రకం మరియు దొడ్డు రకాల వరికి రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు చెప్పారు.రైతులు ఈ మద్దతు ధరలు పొందాలంటే తేమ శాతం నియమిత స్థాయిలో ఉండాలి. చెత్త తాలు, మట్టి పెడ్డలు, రాళ్లు, రంగు మారిన ధాన్యం, మొలికెత్తిన ధాన్యం, పురుగు నష్టపరిచిన ధాన్యం, తక్కువ రకముల మిశ్రమ ధాన్యం వంటి నాణ్యతలో లోపాలు ఉండకూడదని అధికారులు స్పష్టంగా తెలియజేశారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సమయంలో ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు న్యాయమైన ధరలతో పాటు బోనస్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు ప్రక్రియ కూడా త్వరితగతిన జరుగుతోందని, గత ఖరీఫ్ సీజన్‌లో రెండు నుంచి మూడు మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయగా, ఈ రబీ సీజన్‌లో కూడా తక్కువ తేడాతో వరి వస్తుందని అంచనా వేశారు.రైతులకు దళారీలు లేకుండా నేరుగా కేంద్రాల వద్ద కొనుగోలు చేపడుతూ, బ్యాంక్ ఖాతాల్లో తగిన మొత్తాన్ని వేగంగా జమ చేయడం కోసం సహకార సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి రైతు ఉత్పత్తికి న్యాయమైన ధర కల్పించడమేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రావిరాల మాజీ తాజా సర్పంచ్ వనజా శ్రీనివాస్ రెడ్డి, బండ రావిరాల మాజీ తాజా సర్పంచ్ కవాడీ శ్రీనివాస్ రెడ్డి,బాచారం మాజీ తాజా సర్పంచ్ సంతోషి కిషన్, మాజీ ఎంపీటీసీ మలిపెద్ది కృష్ణారెడ్డి, కళ్లెం ధర్మారెడ్డి, వ్యవసాయ అధికారి పల్లవి, ఏఈఓ రఘు, ముఖ్య కార్యనిర్వాకాధికారి మల్లికార్జున, సహకార సంఘం సిబ్బంది, వ్యవసాయ అధికారుల సిబ్బంది, మహేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి ,కిషన్ గౌడ్, అంజిరెడ్డి ,అశోక్ రెడ్డి ,ప్రతాపరెడ్డి, శివలింగం ,కృష్ణారెడ్డి ,ధర్మారెడ్డి, రమేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి పెంటారెడ్డి,, మల్లేశు, పెంటయ్య ,శ్రీశైలం, సురేష ,నర్సిరెడ్డి, స్వామి ,రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



హయత్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో చిన్న రావిరాల, బండరావిరాల, గుహలేటి గ్రామాలకు చెందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిన్న రావిరాల మాజీ తాజా సర్పంచ్ వనజా శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రైతుల పంటలకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతం మూసి పరివాహక ప్రాంతం కావడంతో తేమ శాతం 17 వరకు ఉన్న వడ్లను కూడా కొనుగోలు చేయడం ఎంతో సానుకూల చర్యగా అభివర్ణించారు. రైతులు సమస్యలు ఎదుర్కొనకుండా త్వరితగతిన వడ్లు కొనుగోలు చేస్తున్నందుకు సంఘం చైర్మన్‌ను అభినందించారు. వ్యవసాయ అధికారులు, సహకార సంఘం సమన్వయంతో వ్యవస్థ గాడిలో పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వడ్లు తేవాల్సిన విధానం, తేమ శాతం, గుణాత్మకత తదితర అంశాలపై రైతులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.రైతుల శ్రమకు తగిన విలువ లభించేలా కృషి చేస్తున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**చిన్న రావిరాల మాజీ తాజా సర్పంచ్ వనజా శ్రీనివాస్ రెడ్డి**





Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వానకాలం సాగు కోసం రైతులను సమయాత్తం చేయనున్న వ్యవసాయ శాఖ

రంగారెడ్డి / నగరనిజం :వానకాలం పంటల సాగు ప్రారంభించనున్న ఈ దశలో రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ కార్యాచరణను రూపొందించింది. ఈ నెల 5వ తేదీ నుంచి జూన్ 16 వరకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" పేరిట జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.ఇప్పటికే రైతులు వానకాలం సాగు కోసం పొలాలను సిద్ధం చేస్తున్నారు. అయితే నకిలీ విత్తనాల వినియోగం, మోతాదుకు మించిన ఎరువుల వాడకంతో ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సీజన్ ప్రారంభంలోనే శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా గ్రామాలకు వెళ్లి రైతులకు మార్గనిర్దేశనం చేయనున్నారు.ప్రతి గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రైతు వేదికలు లేదా గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. అలాగే రైతుల నమోదు ప్రక్రియ మే 5వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. కేంద్ర పథకాల లబ్దిని పొందేందుకు రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌తో లింకైన ఫోన్‌ను మీసేవ కేంద్రం లేదా వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు తీసుకెళ్లి నమోదు చేసుకోవాలి.రైతులు దూరం నుండి రైతు వేదికలకు వెళ్లలేకపోవడంతో శాస్త్రవేత్తల భేటీ కార్యక్రమం ద్వారా సమాచారంలో లోటు తీరుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం



రంగారెడ్డి / నగరనిజం :అఖిల భారత యువజన సమైక్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తైలి మధు ఆధ్వర్యంలో అబ్దుల్లాపురం మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆవిర్భావ దినోత్సవ వేడుక నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఏఐ వైఎఫ్ నాయకులుసిపిఐ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి హాజరై జెండా ఎగురవేశారు, కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ముత్యాల యాదిరెడ్డి పాల్గొన్నారు, కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్రంలోని ప్రతి యువకుడు క్రమశిక్షణ,దేశభక్తి,సేవాగుణం కలిగి ఉండాలని, దేశ రక్షణకై సైన్యం లో చేరాలన్నారు పనిచేయాలని, భారత రాజ్యాంగం పట్ల అవగాహన ఉండాలని కులమత ఉన్మాదాలకు వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణానికి పాటుపడాలని, సమాజంలోని బుగ్గతలను రూపుమాపేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు బడ్జెట్లో నిధులు కేటాయించి సాంకేతిక నైపుణ్యత, మంచి చదువు ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు చేయాలనియువత చెడుదారులు పోకుండా అవేర్నెస్ కల్పించాలన్నారు యువతను అభివృద్ధిలో భాగస్వాములు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, మండల పార్టీ నాయకులు చిర్ర శేఖర్, ఏఐవైఎఫ్ నాయకులు :సంజీవ, వీరేష్, గణేష్, భాను ప్రసాద్,శ్రవణ్,అరవింద్, చిరంజీవి, శంకర్ నాయక్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డివిజన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



రంగారెడ్డి / నగరనిజం : దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ డివిజన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు గంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ బండారు భాస్కర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన పూర్తి స్థాయిలో జరగలేదని, రెండు రోజులలో ఆ ప్రక్రియను ముగించారని విమర్శించారు.కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సత్యనారాయణ, గోవింద చారి, వాస్పరి వెంకటేష్, యు శక్తిసింగ్, జాంజా నాయక్, లక్ష్మణ్, బాలు నాయక్, ఎర్ర శ్రీకాంత్, శంకర్ నాయక్, విష్ణు చారి, సూర్య నాయక్, బండారి శ్రీధర్, జంగారెడ్డి, భరత్ నాయక్, మనోహర్, శేఖర్, మహిళ నాయకురాలు పార్వతి, గీత తదితరులు పాల్గొన్నారు.

# జి.హెచ్.యం.సి అధికారికి సమ్మె నోటీసు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



రంగారెడ్డి / నగరనిజం : మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సబ్బండ కార్మిక శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ సర్కిల్-3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు మే 20 సమ్మెకు సంబంధించిన నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సామిడి శేఖర్ రెడ్డి, రమావత్ సక్రునాయక్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం నెలకు రూ.26,000 చెల్లించాలని, ప్రతినెల జీతాలను ఐదవ తారీఖు లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. తక్కువ వేతనాలతో అధిక పని చేస్తున్న కార్మికులపై శ్రమదోపిడీ కొనసాగుతోందని, నలుగురు చేయాల్సిన పనిని ఒక్కరితో చేయించారని తెలిపారు.ఈ రంగంలో పని చేస్తున్న వారు ప్రధానంగా దళితులు, బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, పేదవర్గాలకు చెందినవారేనని, వారిని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. జి.హెచ్.యం.సి అధికారులు సమస్యలపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, సరూర్నగర్ మండల కార్యదర్శి భాతరాజు నరసింహ, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బోయపల్లి రాములు గౌడ్ పాల్గొన్నారు.

# నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మెకానిక్ శ్రీను





వనపర్తి జిల్లా: నగర నిజం మే 4 వనపర్తి పట్టణంలోని పాన్ గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్ లో శనివారం రోజున తెల్లవారుజామున ఉదయం 3 గంటలకు అనారోగ్యం తో మరణించిన మహ్మద్ భాను విషయం తెలుసుకున్న మెకానిక్ శ్రీను భౌతిక కాయానికి నివాళు లర్పించి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,వారిని ఓదార్చి,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను ఆయనతోపాటు ఇట్టి కార్యక్రమంలో ఏజాస్,వంగురు అంజి,రాజు, మహేష్, మురళి చారి,కిట్టు,ఆనంద్,అయూబ్ తదితరులు ఉన్నారు.

# "పది ఫలితాల్లో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రభంజనం"

- కార్పొరేట్ స్థాయి ర్యాంకులతో దూసుకెళ్తున్న శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులతో తిరుగులేని విజయం
- విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే స్కూల్ లక్ష్యం
- శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ స్కూల్ చైర్మన్ బీజాపురం గోపాలరావు
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
- మరోమారు విజయకేతనం ఎగురవేసిన శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్
- క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు
- తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం




మొయినాబాద్ మున్సిపాలిటీ మే 03 (నగర నిజం)మొయినాబాద్, మే 3, (నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు విడుదల చేసిన ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ బీజాపురం గోపాలరావు తెలిపారు. పది ఫలితాలలో ఏ లిఖిత కు 600 మార్కులను గాను 568, కే రేణుకా దేవి కు 600 మార్కులకు గాను 555 మార్కులు, కె సుప్రియ 600 మార్కులకు గాను 542 మొత్తం 11మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులు సాధించారు. శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరంతా రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి ఉత్తమ ఫలితాలు సాధించారని శుభసా ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పేర్కొన్నారు. పరీక్షలు ఏవైనా కూడా ఫలితాలలో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటున్నారని తెలిపారు. అత్యంత ప్రణాళిక విద్య భోధన చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ స్కూల్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. పది ఫలితాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ స్కూల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పోరేట్ స్కూల్ లకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారానే జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. పది ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలతో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా నడుపుతున్న సంస్థ శివ సాయి స్కూల్ అని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించే విధంగా కృషి చేసి, ప్రజల మన్ననలు మరింతగా పొందుతామని తెలిపారు. విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించే విధంగా మా తోడ్పాటు ఉంటుందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ అధ్యాపక బృందం, తదితరులున్నారు.

# మదర్స్ ల్యాప్ విద్యార్థులను సన్మానించి అభినందించిన-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి జిల్లా నగర నిజం మే 4 వనపర్తి పట్టణంలోని మదర్స్ ల్యాప్ విద్యార్థులు పదవ తరగతి అత్యధిక మార్పులు సాధన పై దృష్టి సారిస్తే అనుకున్నది సాధించవచ్చు విలువైన సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే మీరు అనుకున్నది సాధించవచ్చని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులుపదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శనివారం రోజున విద్యార్థులను ఎస్పీ రావుల గిరిధర్ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలకు చెందిన కే.సింధుశ్రీ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాప్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా- వంద మందితో సమానం నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 4 పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో పెద్దమందడి ఎస్సై, శివకుమార్ చొరవతో అమ్మపల్లి గ్రామస్తులైన జగదేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి మరియు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను 10 అధునాతన సీసీ కెమెరాలను అమ్మపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రోజున వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు షాపుల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాలో ఏర్పాటుకు సహకరించిన అమ్మపల్లి గ్రామస్తులైన జగదేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి గార్లను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ,రాంబాబు, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



